
నేటి దినపత్రిక
సూర్య
18వ వసంతంలోకి
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు
శనివారం | 21 డిసెంబర్ 2024 | పేజీలు 8

## అనిల్‌కుమార్ యాదవ్‌కి అభినందనల వెల్లువ



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** ఇటీవల వైసీపీ పొలిటికల్ అడ్వైజరీ కమిటీలో అనిల్‌కి చోటు దక్కడంతో జిల్లాలో ఉన్న వైసీపీ శ్రేణులు శుక్రవారం వైసీపీ నేతలు, కార్యకర్తలు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సూళ్లూరుపేట మాజీ ఎమ్మెల్యే సంజీవయ్య ప్రత్యేకంగా పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి అనిల్ కుమార్ యాదవ్ మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలని కోరారు.

## గంజాయి ముఠా అరెస్ట్

**మోటార్ సైకిళ్లు సెల్ఫోన్లు స్వాధీనం చేసుకున్న సీఐ గిరిబాబు**



**కావలి, మేజర్‌న్యూస్ :** డ్రగ్స్, గంజాయి మత్తు పదార్థాలకు యువత బానిసలు కాకుండా కావలిలో ఉన్న అనేక కాలేజీలలో నెల్లూరు జిల్లా సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ ఆదేశాల మేరకు కావలి పట్టణాలు అనేక కాలేజీల్లో మాదకద్రవ్యాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. విద్యార్థులు తమ భవిష్యత్తును సగంలోనే అంతం కాకుండా మంచిగా చదువుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఉద్దేశంతో ఈ అవేర్నెస్ కార్యక్రమాలను నిర్వహించినప్పటికీ, కొంతమంది వ్యక్తులు ఈ గంజాయిలకు బానిసై విద్యార్థులను మత్తులోకి దింపేందుకు కొంతమంది ముఠా సంచరిస్తుందని కావలి రెండో పట్టణ సీఐ గిరిబాబుకు సమాచారం అందడంతో తను వైకుంఠపురం, పెద్ద పావని రోడ్డు రైల్వే బ్రిడ్జి వద్ద గంజాయిని విక్రయిస్తున్న ఎనిమిది మందిని అదుపులోకి తీసుకొని విచారించగా వారి దగ్గర గంజాయి లభించింది వారు పశ్చిమగోదావరి జిల్లాలో గంజాయిని కొనుగోలు చేసి కావలి పట్టణంలో అమ్ముతున్నట్లు తెలిపారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ముద్దాయిలను అదుపులోకి తీసుకొని అరెస్టు చేసి రిమాండ్ పంపారు. వారి వద్ద నుండి రెండు కిలోల 530గ్రాముల గంజాయిని రెండు మోటార్ సైకిల్‌ను, ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నట్లు కావలి డీఎస్పీ శ్రీధర్ పాత్రికేయుల సమావేశం నిర్వహించి వివరాలు వెల్లడించారు.

## మురికి కూపంలో.. ఇస్కపల్లి



- అస్తవ్యస్తంగా డ్రైనేజీ వ్యవస్థ
- చేతి పంపు చుట్టూ మురికి
- వ్యాధులు ప్రబలే అవకాశం
- కన్నెత్తి చూడని అధికారులు

అసలే వ్యాధులు ప్రబలే రోజులు. నిత్యం జ్వరాల బారిన పడి నానా అవస్థలు పడే పరిస్థితి. ఈ తరుణంలో అడపాదడపా వానలు. ఆపై చలి తీవ్రత కూడా పెరిగింది. తాజాగా మండలంలో జికా వైరస్ కూడా ఉందని వదంతులు వినిపిస్తున్న తరుణంలో అధికారులు ఏమాత్రం ఆ గ్రామం వైపు కన్నెత్తి చూడకపోతుండడంతో మురికి కూపంలా మారింది. ఎటు చూసినా చెరువును తలపిస్తున్న అంతర్గత రహదారులు, పూడికతో కూడిన సైడ్ కాలువలు దర్శనమిస్తున్నడంతో గ్రామస్తులు పారిశుద్ధ్య లోపంతో తల్లడిల్లి పోతున్నారు. అదే మర్రిపాడు మండలంలోని ఇర్లపాడు పంచాయతీ ఇస్కపల్లి గ్రామం.

వివరాల్లోకెళ్తే...



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలం ఇర్లపాడు గ్రామ పంచాయతీ పరిధిలోని ఇస్కపల్లి గ్రామంలో బోరు దగ్గర మురికి నీరంతా చేరి దుర్వాస కొడుతున్నది. సైడు కాలువ లేక పక్క ఇల్లనిల్లు వచ్చి మరుగుగా ఏర్పడి ఎటూ పోయే పరిస్టితి. మురికి నీరుండడం వల్ల ఇరుకుటుంభాలు వారుగొడవల పడుతున్నారు. ఆమురికి గుంటవల్ల దోమలు స్వైర విహారం చేస్తున్నాయి. దోమలవళ్ళ ఏజబ్బులు వస్తయోనని, ఏదోమ వచ్చి కుడుతుందోనని ప్రజలు బయపడుతున్నారు. గ్రామంలోని అంతర్గత రహదారులు చెరువులను తలపిస్తున్నాయి. ప్రధానంగా పారిశుద్ధ్య లోపం ఉంచడంతో వ్యాధులు ప్రబలే అవకాశం ఎక్కువగా కనిపిస్తుందని గ్రామస్తులు వాపోతున్నారు. గ్రామంలో పరిస్థితులు తెలుసుకోవాల్సిన సంబధిత అధికారులు కన్నెత్తి చూసే పరిస్థితి కూడా లేదు. ఇప్పటికైనా ఉన్నతాధకారులు గ్రామాన్ని సందర్శించి మురికి గుంటల సత్వర పరిష్కారం మార్గం చూపి సీజనల్ వ్యాధులు, విషజ్వరాలు రాకుండా కాపాడతారని ప్రజలు కోరుకుంటున్నారు.

## గత తప్పిదాలే.. తంటాలు తెచ్చాయి

- గేట్ల నిర్వహణకు అగచాట్లు
- నాసిరకపు పనులే కారణం

చరిత్ర పునాదులపైనే భవిష్యత్తు మనుగడ ఆధారపడుతుంది అన్న నానుడి ఉంది. దానిని నిజం చేస్తూ గతంలో చేసిన లోప భూయిష్ట పనుల నిర్వహణ ప్రాజెక్టు అధికారులను ప్రస్తుతం తంటాలు పడేలా చేస్తున్న వైనం. సోమశిల కండలేరు కెనాల్‌లోని ప్రధాన గేట్ల నియంత్రణ అధికారులను ఆపసోపాలు పెట్టిస్తోంది. దీనికి కారణం 2016లో చేసిన పనులే కావడం గమనార్హం.

వివరాల్లోకెళితే..



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** ఆ ఏడాది కండలేరు కెనాల్‌లోని మూడు గేట్లకు రోలర్ బేరింగ్ పనులకు టెండర్లు జరిగాయి. ప్రాజెక్టుకు చెందిన ఓ ఉద్యోగిని బినామీగా పెట్టి అప్పటి అధికారులు టెండర్ ప్రక్రియ పూర్తిచేశారు. పనుల విలువ సుమారు 10లక్షల రూపాయలు. మూడు గేట్లకు సంబంధించి ఒక్కో దానికి ఆరు చొప్పున 18 రోలర్ బేరింగులు వేయాల్సి వచ్చింది. వర్క్ ఎస్టిమేట్‌లో ఎస్‌కేఎఫ్ కంపెనీకి చెందిన బేరింగులు ఉపయోగించాలని ఉంది. అయితే చెన్నైలో డిస్పోజల్ సెకండరీ గ్రేడింగ్ బేరింగ్‌లను కొనుగోలు చేపట్టి, వాటికి బఫింగ్ చేసి కొత్త వాటిలా కనిపించేలా మసి పూసి మారేడు కాయ అన్న చందంగా మార్చారు. అవి కొత్త వాటిగా ఉండేలా నెల్లూరులోని బీవినగర్‌లో వాటిని పెట్టేందుకు అట్టపెట్టలను ప్రత్యేకంగా తయారు చేశారు. వాటిని అక్కడినుండి సోమశిల ప్రాజెక్టు కార్యాలయానికి ఓ వాహనంలో తీసుకువచ్చారు. క్రిందకు దించే క్రమంలో అట్టపెట్టల నుండి బేరింగులు బయటపడటంతో వాటిని పరిశీలించిన ఓ వర్క్ చార్జ్ వెల్డింగ్ ఉద్యోగి ఇదేమిటని పనులను చేజిక్కించుకుని బినామీగా ఉన్న ఎలక్ట్రిషన్ ఉద్యోగిని అడిగాడు.

కొత్త బేరింగులపై ఎటువంటి

-మిగతా 2లో

### కార్పొరేషన్ అకౌంట్స్ విభాగం

## అధికారులతో సమీక్ష

**నెల్లూరు కార్పొరేషన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరపాలక సంస్థ కార్యాలయం మేయర్ ఛాంబర్ నందు నగరపాలక సంస్థకు సంబంధించిన అకౌంట్స్ విభాగం అధికారులతో మేయర్ స్రవంతి జయవర్ధన్ శుక్రవారం సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మేయర్ స్రవంతి జయవర్ధన్ అధికారులకు పలు సూచనలు, సలహాలు తెలియజేశారు. ఈ సమీక్ష సమావేశంలో అకౌంట్స్ సుపరిండెంట్ పద్మజా, విశ్వరత్నం తదితరులు పాల్గొన్నారు.



# భూ సమస్యలు తక్షణమే పరిష్కరించే వేదిక

**రెవెన్యూ సదస్సులు : తహసిల్దార్ ప్రమీల**




**జలదంకి, మేజర్‌న్యూస్ :** గ్రామస్థాయిలో భూ సమస్యలను తక్షణమే పరిష్కరించే వేదిక రెవెన్యూ సదస్సు అంటూ జలదంకి తాసిల్దార్ ప్రమీల అన్నారు. శుక్రవారం జలదంకి మండలంలోని జమ్మలపాలెంసచివాలయంలో రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ ప్రమీల మాట్లాడుతూ.. రెవెన్యూ సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని, ప్రజల చెంతనే రెవెన్యూ సేవలు అందించేందుకు ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులును నెరవేస్తుందని, దీర్ఘకాలంగా అపరిష్కతంగా ఉన్న భూ సమస్యల పరిష్కారానికి ఈ సదస్సుల శాశ్వత పరిష్కారం లభించే విధంగా ప్రభుత్వం నిర్వహిస్తుందని తాహసిల్దార్ ప్రమీల తెలిపారు. ముటెషన్, ఓ సర్వేకు సంబంధించి పలాజీలు రెవెన్యూ సదస్సులు రావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు పులువంట మధుమోహన్ రెడ్డి మాట్లాడుతూ.. భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులో నిర్వహిస్తున్నట్లు పులుగుంట మధుమోహన్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బుర్రి శ్రీవేణి, మాజీ సర్పంచ్ నక్క మాధవరావు, ఆర్ఐ శ్రీజ, వీఆర్వోలుమణికంఠ, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## డీఎస్పీ, ఆర్డీఓని కలిసిన టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలేపాటి

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి తెలుగుదేశం పార్టీ మాజీ ఇన్‌చార్జ్, ప్రస్తుత తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాలేపాటి సుబ్బానాయుడు శుక్రవారం కావలి ఆర్డిఓ ఎస్.వంశీకృష్ణను కలిసి శాలువాతో సత్కరించి కొద్ది నిమిషాలు కొన్ని సమస్యలపై వారు చర్చించుకున్నారు. అనంతరం కావాలి డీఎస్పీ సేదరని కలిసి శలువాతో సత్కరించి అభినందనలు తెలిపారు. అనంతరం కొద్ది నిమిషాలు వారితో మాట్లాడి చర్చించుకున్నారు. మాలేపాటితోపాటు తెలుగుదేశం పార్టీ నాయకులు ఉన్నారు.

# వాహనదారులు నిబంధనలు తప్పక పాటించాలి



**బోగోలు, మేజర్‌న్యూస్ :** నూతనంగా కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన చట్టాలను వాహనదారులు తప్పనిసరిగా పాటించాలని బిట్రగుంట ఎస్ఐ బోజ్య నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం బోగోలు బజాజ్ కూడలిలో వాహనాలను తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేంద్ర ప్రభుత్వం నూతనంగా తీసుకుని వచ్చిన రహదారుల భద్రత చట్టం కింద సరైన పత్రాలు లేని వాహనదారులకు చలానాలు విధిస్తున్నామని తెలిపారు. వాహన లైసెన్స్ లేకుండా వాహనం నడిపితే 5000, అతివేగంగా వాహనం నడిపే 1000, డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడితే 10,000, రేజింగ్ స్పీడ్‌తో వాహనం నడిపితే 5000, హెల్మెట్ ధరించకపోతే 1000, వాహనం పై ముగ్గురు ఎక్కించుకునే నడిపితే 1200, ద్విచక్ర వాహనాలపై ఓవర్ లోడ్ కలిగిన 2000, వాహనానికి ఇన్సూరెన్స్ లేకపోయినా 2000, అత్యవసర సేవల వాహనాలను అడ్డుకుంటే 10000, కార్లులో సీటుబెల్టు పెట్టుకోకపోతే1000 రూపాయలు కొత్త చట్టంలో అధిక జరిమానంగా విధిస్తున్నట్లు తెలిపారు. వాహనదారులు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కొత్త చట్టాలను తప్పనిసరిగా పాటించాలని, చట్టాలను వ్యతిరేకిస్తే కఠిన చర్యలు తప్పవని పేర్కొన్నారు.

# గత తప్పిదాలే.. తంటాలు తెచ్చాయి

*(మొదటి పేజీ తరువాయి)*



కంపెనీ తాలూకు గుర్తులు లేకపోవడంపై అప్పుడు అంతా అవాక్కు అయిన సంఘటన చోటు చేసుకుంది. కాగా ఈ వ్యవహారం అంతటి వెనుక అప్పటి ప్రాజెక్టు డి.ఈ హస్తం ఉందని తెలుసుకున్న తర్వాత అంతా మిన్న కుండిపోయారు. ఈ తరహాలో కేవలం మొత్తం పనుల నిర్వహణ వ్యయంలో 50శాతం కూడా ఖర్చు చేయకుండా నాసి రకపు మెటీరియల్ వినియోగించి పనులను పూర్తి చేశారు. ఆ విధంగా చేపట్టిన పనుల నేపథ్యంలో నేడు మూడు గేట్ల పరిస్థితి అధ్వానంగా మారిందన్న విమర్శలు ఉద్యోగుల్లోని వస్తున్నాయి. నేపథ్యంలో ప్రస్తుతం గేట్ల నిర్వహణ నియంత్రణ విషయంలో వాటిని పైకి లిఫ్ట్ చేయలేని దుస్థితి ఏర్పడింది. దశాబ్ద కాలంగా నీటి పంపిణీ చేపట్టి ఆపై గేట్లను దించాలనుకున్న ప్రతిసారి అవి రోలర్లపై సులువుగా కదలక మొరాయిస్తున్నాయి. వాటిని దించేందుకు ప్రాజెక్టు అధికారులు ఉన్న అరకొర సిబ్బందితో నేడు భగీరథ ప్రయత్నమే చేస్తున్నారు. ఈ దుస్థితితో జలాశయానికి వరద నీరు వచ్చిన ప్రతిసారి సోమశిల ప్రాజెక్టు గేట్ల నుండి నిత్యం నీరు వృధాగా వెళుతున్న పరిస్థితి నెలకొంది. ఈ విధంగా ప్రాజెక్టు అధికారులకు కండలేరు కెనాల్ లోని గేట్ల నిర్వహణకు ఇనుప చైన్ రోప్‌లు, భారీ తాళ్లతో తీవ్ర వ్యయ ప్రయాసలు పడుతున్నారు. అప్పుడు చేసిన ఘోర తప్పిదానికి అధికారులను సిబ్బందిని తీవ్ర ఇక్కట్ల పాలు చేస్తుంది. ఇకనైనా నాసిరకపు చేతివాట పనులకు స్వస్తి చెప్పి ప్రతిష్టమైన, నాణ్యమైన కార్యక్రమాలు నిర్వహించాలని సర్వత్ర కోరుతున్నారు.

## కౌలు డబ్బులు అడిగితే కొడతారా..




**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** జోసెఫ్ పేట్ గ్రామంలో 80 ఏళ్ల వెంకట సుబ్బయ్య తన భార్యతో కలిసి ప్రశాంతంగా జీవిస్తున్నాడు. అయితే, లీజు భూమి పంటకు డబ్బు చెల్లించకపోవడంతో, నరసింహ, వీరస్వామి అనే ఇద్దరు యువకులు 19 డిసెంబర్ రాత్రి ఆయన ఇంట్లోకి అనుమతి లేకుండా ప్రవేశించారు. 'డబ్బులు అడిగితే అంతేనా?' అంటూ ఆ ఇద్దరు వెంకట సుబ్బయ్యను బెదిరించడమే కాదు, ఆయనను మరియు ఆయన భార్యను చెయ్యి, కాళ్లతో కొట్టారు. మరుసటి రోజు, వెంకట సుబ్బయ్య పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేశాడు. పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి నిందితులపై చర్యలు తీసుకున్నారు.

**నారాయణ క్యాంప్ కార్యాలయంలో**

## ముందస్తు ప్రీ క్రిస్మస్ సంబరాలు

- కేక్ కట్ చేసిన మంత్రి నారాయణ సతీమణి రమాదేవి
- ప్రత్యేక ప్రార్థనలు చేసిన క్రైస్తవ సోదర సోదరీమణులు
- ఆకట్టుకున్న చిన్నారుల నృత్యాలు



**నెల్లూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరం గోమతి నగర్‌లోని మంత్రి నారాయణ క్యాంప్ కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని.. ప్రీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రి డాక్టర్ పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె క్రైస్తవ సోదరీమణులు, చిన్నారులు, 28వ డివిజన్ల టీడీపీ మహిళా నాయకురాళ్లతో కలిసి కేక్ కట్ చేసి అందరికి పంచి పెట్టి.. ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. చిన్నారులు ప్రదర్శించిన నాటికలు, నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం రమాదేవి మాట్లాడుతూ.. సమాజంలో అసమానతలు ఉన్నాయని, వాటి పరిష్కారానికి బైబిల్ మార్గం చూపించిందన్నారు. సమానత, శాంతికోసం ఏసుక్రీస్తు జీవితాంతం శ్రమించారని తెలిపారు. ఆధునిక సమాజంలో నెలకొన్న అసమానతలు, అశాంతికి ఏసుక్రీస్తు, పరిష్కర మార్గం చూపించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ తాళ్ళపాక అనురాధతో పాటు మాజీ జెడ్పిటిసి విజేతరెడ్డి, జనసేన మహిళలు నాయకురాళ్లు పాల్గొన్నారు.

## పునాది అక్షరాస్యత, సంఖ్యాశాస్త్రంపై అవగాహన

**వెంకటాచలం, మేజర్‌న్యూస్ :** ఈనెల 16వ తేదీ నుండి 21వ తేదీ వరకు వెంకటాచలం మండలం, గొలగమూడి వద్ద ఉన్న ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టూరిజం అండ్ ట్రావెల్ మేనేజ్‌మెంట్ (ఐఐటీటీఎం) నందు ఫౌండేషనల్ లీటరసీ అండ్ న్యూమరసీ (ఎఫ్ఎల్ఎన్) శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారంర ఎస్సీఈఆర్టీ లెక్చరర్ మాధవి ఈ కార్యక్రమానికి అబ్జర్వర్‌గా హాజరయ్యారు. మాధవి సందేశం, భాషా, గణిత పునాది: 1వ, 2వ తరగతులలో భాష, గణిత అంశాల పునాది బలంగా ఉండడం ద్వారా విద్యార్థులు మెరుగైన ఫలితాలను సాధించగల రని పేర్కొన్నారు. 2026–27 నాటికి లక్ష్యాలు, 3వ తరగతి ముగిసే నాటికి విద్యార్థులకు అందించవలసిన అభ్యసన ఫలితాలను సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. తల్లిదండ్రులతో సన్నిహిత్యం, తల్లిదండ్రులతో సంబంధాలను మెరుగుపరచడం ద్వారా గుణాత్మక విద్య అందించవచ్చని తెలిపారు. సమయ పాలన, సమయానికి ప్రాధాన్యత ఇచ్చి, విద్యార్థులలో సమయ విలువను అవగాహన చేయాలని తెలిపారు.

# జరుగుచున్న అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే



**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎన్నికైన కావ్య కృష్ణారెడ్డి కావలి పట్టణం, నియోజకవర్గాన్ని అభివృద్ధి పదంలో నడిపించునందుకు ప్రజలకు రవాణా సౌకర్యం లోనూ ద్విచక్ర వాహనదారులు విషయంలోనూ ఎక్కడ కూడా ఇబ్బందులు కలగకుండా రోడ్ల మరమ్మతుల్లోనూ అలాగే కావలి పట్టణంలో మున్సిపాలిటీ పరిధిలో ఉన్న 40వ వార్డులో ఎక్కడైతే రోడ్లు అధ్వానంగా ఉన్నాయో అక్కడ గుర్తించి రోడ్లు వేయడం జరిగింది. అదేవిధంగా కావలి ముసునూరు గురు రాఘవేంద్ర కాలనీలో శరవేగంగా జరుగుతున్న రైల్వే అండర్ పాస్, అండర్ గ్రౌండ్ డ్రైనేజీ, సైడ్ డ్రైనేజీ, రోడ్డు విస్తరణ పనులను శుక్రవారం ఎమ్మెల్యే కావ్య పరిశీలించి తగు సూచనలు సలహాలు చేశారు. అలాగే ఇందిరమ్మ కాలనీ బాలకృష్ణారెడ్డి నగర్ వెంగళరావు నగర్, చంద్రబాబు నగర్ వాసుల కు రవాణా సౌకర్యాన్ని మెరుగుపరిచేందుకు మహోత్తరమైన కార్యం రైల్వే అండర్ పాస్ ఇది కూడా త్వరగా పూర్తయ్యేందుకు సంబంధిత పనులు కూడా పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కావలి నియోజకవర్గం అన్ని విధాల అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అందిస్తున్న సహకారం గొప్పదని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# కావలి డిపోలో డోర్ డెలివరీ మాసోత్సవాలు



**ప్రారంభించిన జిల్లా ప్రజా రవాణా అధికారి మురళీబాబు**

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణంలో ఏపీఎస్ ఆర్టీసీ అందిస్తున్న పార్సెల్ కొరియర్ సరకు రవాణా సేవల గురించి ఆర్టీసీ కార్మికులు విస్తృతంగా ప్రచారం చేయాలని నెల్లూరు జిల్లా ప్రజా రవాణాధికారి (డిపిటిఓ) మురళీబాబు శుక్రవారం తెలిపారు. ఆయన కావలి డిపోలో డోర్ డెలివరీ మాసోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడుతూ.. దేశంలోనే మొదటిసారిగా ఏపియస్ ఆర్టీసీ సరకు రవాణా సేవలను ప్రారంభించిందని అన్నారు. ఈ స్ఫూర్తితో తెలంగాణా ఆర్టీసీతో సహా పలు రాష్ట్రాల ఆర్టీసీ సంస్థలు కార్గో సేవలను ప్రారంభించాయని, ఇప్పటికీ కొన్ని రాష్ట్రాల ఆర్టీసీ అధికారులు ఏపియస్ ఆర్టీసీ అందిస్తున్న సేవలను అధ్యయనం చేయడానికి వస్తున్నారని పేర్కొన్నారు. ఏపియస్ ఆర్టీసీ రాష్ట్రంలోని 80 పట్టణాలలో డోర్ డెలివరీ సేవలను ప్రారంభించిందని అన్నారు. 50 కేజీల వరకు డోర్ డెలివరీ చేస్తుందని, మన ఆర్టీసీ అందించినంత వేగంగా ఇతర ఏ ప్రైవేట్ రవాణా సంస్థలు సరకు డెలివరీ చెయ్యలేవని అయన పేర్కొన్నారు. డోర్ డెలివరీ మాసోత్సవాల సందర్భంగా ప్రతీ కార్మికుడు కార్గో సేవల గురించి తమ తమ పరిధిలో విస్తృతంగా ప్రచారం చేయాలని అన్నారు. ఈ మాసోత్సవాలలో ప్రతీ ఉద్యోగి కనీసం నలుగురి నుండి డోర్ డెలివరీ పార్శెళ్ళు బుక్ చేయాలనీ, రాబోయే క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగల సందర్భంగా తమ పరిధిలోని వారిచే గ్రీటింగ్స్, దుస్తులు, స్వీట్లు రవాణా చేయించి ఏపియస్ ఆర్టీసీ అభివృద్ధికి సహకరించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ ట్రాఫిక్ మేనేజర్ (కమర్షియల్) దివ్యకామాక్షి, కావలి డిపో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) కల్పన, అసిస్టెంట్ ఇంజనీర్ (మెకానికల్) ఖాజా మొహిద్దీన్, కావలి బస్టేషన్ ఇంచార్జి రమేష్ బాబు, రీజియన్ మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ పెంచలయ్య, డిపో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రవిప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యాధి నిరోధక టీకాలపై అవగాహన అవసరం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** పిల్లలకు వేసే వ్యాధి నిరోధక టీకాలు వేసిన తరువాత ప్రతికూల సంఘటనలు సలహా సంఘ సమావేశం శుక్రవారం జిల్లా విద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ ఎం.పెంచలయ్య మాట్లాడుతూ.. పిల్లలకు వ్యాధి నిరోధక టీకాలు వేసిన అనంతరం కొన్నిసార్లు కొంత మంది పిల్లలకు వేసిన చోట నొప్పి, వాపు, జ్వరము వంటివి వస్తుంటాయి. ఇవి ఎటువంటి మందులు వాడకుండానే వాటంతట అవే తగ్గిపోతుంటాయి, వీటిని తేలికపాటిగా గుర్తిస్తారని చెప్పారు. కొంత మందికి ఇవి మందులు వాడవలసి వస్తుంది, ఆసుపత్రి లో చేర్చి చికిత్స చేయవలసి ఉంటుంది, మరణం కూడా సంభవించవచ్చు. ఈ ప్రతికూల సంఘటనలను తీవ్రమైనదిగా గుర్తిస్తారు. నమోదయిన ప్రతి కేసును 24 గంటల లోపే జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారిణి వారికి తెలియజేయాలని, జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ యాజమాన్యము వారిని ఆదేశించారు. ప్రభుత్వ ఆధ్వర్యంలోని నెల్లూరు జీజీహెచ్, ప్రైవేట్ యాజమాన్యంలోని నారాయణ మెడికల్ కాలేజీ ఆసుపత్రి యందు ప్రతి రోజూ పుట్టిన పిల్లలకు 24 గంటలలోపు వేయవల్సిన 'జీరోడోస్' వ్యాక్సిన్లు వేసే ఏర్పాట్లు చేశామని తెలియజేశారు. జిల్లా వ్యాధి నిరోధక టీకాల అధికారిణి ఏ.ఉమామహేశ్వరి మాట్లాడుతూ.. తీవ్రమైన ఏఈఎఫ్ఐలు నమోదైన 24 గంటలలోపే సంబంధిత వైద్య బృందం, పోలియో సర్వ్ లెన్స్ విభాగం డబ్ల్యూహెచ్ఓ వారు ప్రతి కూల సంఘటనలు గల కారణాలను విశ్లేషించి తగిన చర్యలు తీసుకోబడునని తెలియజేశారు.

## వక్ఫ్ స్థలాల స్థితిగతులను పొందుపరచండి




**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** ఏపీ స్టేట్ వక్ఫ్ బోర్డ్ చైర్మన్, నెల్లూరు పార్లమెంట్ టీడీపీ అధ్యక్షులు అబ్దుల్ అజీజ్ జిల్లాల వక్ఫ్ బోర్డ్ సీఈఓ, ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఆడిటర్స్ తో శుక్రవారం నెల్లూరులోని తన కార్యాలయం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్దుల్ అజీజ్ మాట్లాడుతూ.. గతంలో వక్ఫ్ బోర్డ్ అధికారులు బాగా పని చేసి ఉంటే ఇంకా బాగా పనిచేయాలని, బాగా పనిచేయకపోయి ఉంటే ఇకపై బాగా పని చేయాలని సూచించారు. వక్ఫ్ బోర్డు ఇన్స్పెక్టర్ లు నిజాయితీగా పనిచేయాలని, ఎటువంటి రాజకీయ ఒత్తిళ్లు ఎదురైనా తన దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లాల వ్యాప్తంగా ఉన్న వక్ఫ్ ఆస్తుల స్థితిగతులను పొందుపరచాలని, ఉన్న వక్ఫ్ ఆస్తులతో సంపద సృష్టించడానికి తీసుకోవాల్సిన చర్యలను సిద్ధం చేయాలని ఆదేశించారు. ముందుగా మిగిలి ఉన్న వక్ఫ్ స్థలాలు అన్నిటికీ జియో ట్యాగింగ్ చేయాలని, 32వేల ఎకరాల వక్ఫ్ స్థలాలు అన్యాక్రాంతం కావడానికి గల కారణాలను తెలపాలని అధికారులను ఆదేశించారు. సెంట్ భూమిని సైతం రికార్డ్ లలో పొందుపరచాలని తెలిపారు.

## 'వీర్ బాల్ దివాస్'ను నిర్వహించాలని వినతి



**నెల్లూరు సిటీ, మేజర్‌న్యూస్ :** బాల్యంలోనే దేశం కోసం ధర్మం కోసం తమ ప్రాణాలను సైతం తృణప్రాయంగా త్యాగం చేసిన బాబా జోరవర్ సింగ్, బాబా ఫతేసింగ్‌లు నేటి విద్యార్థులకు ఆదర్శంగా తీసుకోవాలని ఈ అంశాన్ని పాఠశాలల్లోని ఉపాధ్యాయులు, అధ్యాపకులు వారికి తెలియజేయాలని ఈనెల 21తేది నుంచి 26న వరకు జరిగే 'వీర్ బాల్ దివాస్' ను జిల్లాలోని అన్ని పాఠశాల యందు నిర్వహించాలని కోరుతూ ఈ మేరకు శుక్రవారం భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యదర్శి కందికట్ల రాజేశ్వరి, బిజెపి జిల్లా కార్యదర్శి చిలకా ప్రవీణ్, బిజెపి యువమోర్చా జిల్లా అధ్యక్షుడు గుత్తా అశోక్ నాయుడులు జిల్లా విద్యాశాఖ అధికారి ఆర్.బాలాజీ రావుకి వినతిపత్రాన్ని సమర్పించారు. భారత ప్రభుత్వం బాల్ వీర్ దివాస్‌కి చెందిన గెజిట్ పత్రాన్ని ఆయనకు అందించారు. జిల్లా లోని అన్ని పాఠశాల నందు విద్యార్థినీ విద్యార్థులకు' వీర్ బాల్ దివాస్' గురించి తెలియజేసి వారి త్యాగస్ఫూర్తిని అర్థమయ్యేలా విద్యార్థిని విద్యార్థులకు తెలియజేయాలన్నారు. ఈ వేడుకలను భారత ప్రధాని నరేంద్ర మోడీ అత్యంత ఘనంగా నిర్వహించేందుకు సన్నద్ధమయ్యారన్నారు.

## టెండర్లు పిలవడానికి పంచాయతీ ఆమోదం



**ముత్తుకూరు, మేజర్‌న్యూస్ :** ముత్తుకూరు గ్రామపంచాయతీలో వివిధ పనులకు సంబంధించి చట్టబద్ధంగా టెండర్లు ఆహ్వానించే ప్రక్రియలో స్థానిక పంచాయతీ పాలకవర్గం ఆమోదం తెలిపింది. శుక్రవారం సర్పంచ్ లక్ష్మి ఆధ్వర్యంలో పంచాయతీ సాధారణ సమావేశాన్ని పంచాయతీ కార్యదర్శి జగదీష్ నిర్వహించారు. మెజార్టీ వార్డు సభ్యులు హాజరు కావడం జరిగింది. అజెండాలో రూపొందించిన అంశాలతోపాటు మరికొన్ని అంశాలపై చర్చ జరిగింది ఆమోదంను వార్డు సభ్యులు తెలిపారు. గతంలో పలుమార్లు సమావేశం వాయిదా పడగా ఈసారి సమావేశం సక్సెస్ అయ్యింది. అభివృద్ధి పనులకు సహకరించిన వార్డు సభ్యులకు పంచాయతీ పాలకవర్గం ధన్యవాదాలు తెలియజేసింది. కార్యక్రమంలో విస్తరణ అధికారి హేమంత్, వార్డు సభ్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కేజీబీవీలో విద్యార్థినులకు అవగాహన

**అనుమసముద్రంపేట, మేజర్‌న్యూస్ :** మండల కేంద్రమైన ఏఎస్ పేటలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో చదువుతున్న విద్యార్థినులకు గుడ్ టచ్- బ్యాడ్ టచ్‌లపై క్షుణ్ణంగా అవగాహన ఉండాలని సంగం సీఐ వేమారెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఏఎస్ పేట మండల కేంద్రంలోని కస్తూరిబా బాలికల పాఠశాలలో గుడ్ టచ్- బ్యాడ్ టచ్‌లపై సీఐ వేమారెడ్డి, స్థానిక ఎస్ఐ ఏ.సైదులు, బాలికలకు అవగాహన కల్పించారు. స్పర్శలో తేడాలను కనిపెట్టలేని చిన్నారులు కామాంధుల దుర్మార్గాలకు బలైపోతున్నారని తెలిపారు. అలాగే సాధారణంగా పిల్లలకు ఏ విషయం అయినా వారి చదువు లేదా జ్ఞానం ద్వారా తెలుస్తాయన్నారు. కానీ గుడ్ టచ్.. బ్యాడ్ టచ్ మధ్య తేడాపై ప్రతి పాఠశాలల్లో వారికి



ఉపాధ్యాయులు, ప్రత్యేకంగా అవగాహన కల్పించాలని కోరారు. అలాగే వ్యక్తిగత శరీర భాగాల గురించి అవగాహన వచ్చేలా తల్లిదండ్రులు బాలికలకు సూచించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ లక్ష్మమ్మ, ఉపాధ్యాయినీలు బోధి నేతర సిబ్బంది, విద్యార్థినీలు పాల్గొన్నారు.


# చర్చిల వద్ద పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి సారించండి

## మున్సిపల్ చైర్ పర్సన్ మోర్ల సుప్రజ



**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** పవిత్ర క్రిస్మస్ సందర్భంగా బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలోని చర్చిల పరిశుభ్రంగా వుంచాలని చైర్ పర్సన్ మోర్ల సుప్రజమురళి శానిటేషన్ సిబ్బందిని ఆదేశించారు. బుచ్చిరెడ్డి పాళెం పట్టణం నగర పంచాయతి కార్యాలయంలోని తన ఛాంబర్‌లో పారిశుధ్య మేస్త్రీలతో సమీక్ష ఆమె నిర్వహించారు. బుచ్చిరెడ్డి పాళెం పట్టణంలోని ప్రతి చర్చి వద్ద పరిశుభ్రంగా ఉండేటట్లు పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. క్రిస్మస్ పండుగ నేపథ్యంలో చర్చిల వద్ద ప్రీ క్రిస్మస్ వేడుకలు జరుగుతుంటాయని క్రిస్మస్ పండుగ అయ్యేంత వరకు చిన్న పెద్ద అనే తేడా లేకుండా ప్రతి చర్చి వద్ద రోజువారీ పారిశుధ్య చర్యలు చేపట్టాలని చైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి కోరారు.

# కాకర్లసంహిత్ పరామర్శలు



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని పలు కుటుంబాలను శుక్రవారం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ తనయుడు సంహిత్ పరామర్శించారు. పట్టణంలోని సుద్దబావివీధికి చెందిన షేక్ అక్బర్ అల్లుడు యస్థాన్ ఆమెరికాలో మృతిచెందడంతో ఆయన కుటుంబాన్ని పరామర్శించి అన్ని విదాల అండగా ఉంటానని హామీ ఇచ్చారు. కావలి మార్గంలో గల ఎస్టీ కాలనీని సందర్శించి వారి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. అలాగే మండలంలోని ఆర్లపడియ పంచాయతీ కోటా యలపల్లి గ్రామంలో జొన్నలగడ్డ నారాయణ కుటుంబాన్ని పరామర్శించారు. నారాయణ వివాహమైన వారంలోపే ప్రమాదంలో కాలు విరిగి తీవ్ర ఇబ్బందులు పడుతుండడంతో కుటుంబాన్ని ఆదుకుని ఉపాధి కల్పిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల టీడీపీ కన్వీనర్ బయ్యన్న, టీడీపీ నాయకులు రియాజ్, బొల్లా నరసింహులు, సందానీ, నల్లిపోగు నరసింహులు, తుమ్మల కిరణ్, సీహెచ్ శివకృష్ణబాబు, అంకయ్య, మాల్యాద్రి తదితరులు పాల్గొన్నారు.

# బ్రాహ్మణపల్లి, చాబోలు గ్రామాల్లో రెవెన్యూ సదస్సులు



**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని బ్రాహ్మణపల్లి, చాబోలు గ్రామాల్లో శుక్రవారం మండల ఇన్‌చార్జ్ తాసిల్దార్ అనిల్ కుమార్ రెవిన్యూ సదస్సులను నిర్వహించారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు చాబోలు గ్రామంలో, మధ్యాహ్నం రెండు గంటల నుంచి ఐదు గంటల వరకు బ్రాహ్మణపల్లి గ్రామంలో ఈ సదస్సులను నిర్వహించడం జరిగింది. భూ సమస్యల పట్ల రైతులు వారి అర్జీలను అధికారులకు ఇచ్చారు. వచ్చినటువంటి అర్జీలను ఆన్లైన్లో పొందుపరిచి రైతులకు తగు రసీదులను అందజేశారు. ప్రధానంగా పాసు పుస్తకాలు లేవని, వన్ బి, అడంగల్ చేర్చాలంటూ రైతులు అర్జీలు ఇచ్చారు. వీలైనంత త్వరగా వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తామని రెవెన్యూ అధికారులు రైతులకు భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో చాబోలు సర్పంచ్ పుట్టం శ్రీనివాసులు రెడ్డి, బ్రాహ్మణపల్లి సర్పంచ్ ఓబులేసు, వనిపెంట వెంకట సుబ్బారెడ్డి, రాజాల రామకృష్ణారెడ్డి, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

# వైసీపీ డాక్టర్ వింగ్ జిల్లా అధ్యక్షునిగా డాక్టర్ ప్రణీత్



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ డాక్టర్స్ విభాగం జిల్లా అధ్యక్షునిగా ఆత్మకూరు ఎస్‌వి ప్రజావైద్యశాల ఎండీ, వింజం దోరసానమ్మ ఛారిటబుల్ ట్రస్టు చైర్మన్ డాక్టర్ ప్రణీత్ నియమితులైయ్యారు. శుక్రవారం పార్టీ ప్రకటించిన నూతన అధ్యక్షుల జాబితాలో ఆయన పేరును డాక్టర్ వింగ్ జిల్లా అధ్యక్షునిగా ప్రకటించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రణీత్ మాట్లాడుతూ.. తనపై నమ్మకం ఉంచి వైఎస్సార్సీపీ డాక్టర్స్ వింగ్ అధ్యక్షునిగా ఎంపిక చేసిన రాష్ట్ర అధ్యక్షులు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు కాకాణి గోవర్ధన్ రెడ్డి, ఆత్మకూరు మాజీ ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డిలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నామని అన్నారు. వైఎస్సార్సీపీ మరింత బలోపేతానికి తన వంతుగా కృషి చేస్తానని, నా బాధ్యతలను సక్రమంగా నిర్వహించేందుకు అందరిని సమన్వయం చేసుకుని పార్టీ బలోపేతానికి మరింత శ్రమిస్తానని ఈ సందర్భంగా డాక్టర్ ప్రణీత్ పేర్కొన్నారు. అనేక సామాజిక సేవలందిస్తున్న డాక్టర్ ప్రణీత్ వైసీపీ వైద్యుల విభాగం జిల్లా అధ్యక్షుడుగా నియమితులు కావడం పట్ల పలువురు డాక్టర్లు, వైసీపీ నాయకులు ఆయనను అభినందించారు.

## ఆ కళేబరాలు ఆవుయే



**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** ఉదయగిరి దుర్గం అడువుల్లోని హనుమాన్నాలా సమీపంలో గల నల్లబండ వద్ద ఉన్న మూగజీవాల కళేబరాల అవశేషాలు ఆవులయేనని రేంజ్ అధికారి బీఎస్ కుమారరాజా శుక్రవారం తెలిపారు. బుధవారం నల్లబండ వద్ద మూగ జీవాల కళేబరాల అవశేషాలు స్థానికులు గుర్తించారు. అవి వన్యప్రాణల కళేబరాల అవశేషాలంటూ ప్రచారం జరిగింది. దీంతో ఆటవీ శాఖాధికారులు కుర్రపల్లి పశు వైద్యాధికారి వినయ్ సంఘటనా స్థలానికి తీసుకెళ్లారు. ఆయన మూగజీవాల శరీర భాగాలను సేకరించి పరీక్షలు నిర్వహించారు. ఆ పరీశరాల్లో కళేబరాల అశేషాలు ఆవుయేనని నిర్ధారిస్తూ నివేదిక అందజేసినట్లు రేంజ్ అధికారి తెలిపారు.

## రైతు సంఘం ఆధ్వర్యంలో ధర్నా



**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం ఆత్మకూరు ఏపీఎస్పీడీసీఎల్ డివిజినల్ కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ.. అనంతసాగరం చేజర్ల ఏఎస్పేట ఆత్మకూరు సుమారు 750 వ్యవసాయ మోటార్లకు రైతులు డబ్బు చెల్లించినప్పటికీ రైతులకు ట్రాన్స్ఫారాలు విద్యుత్ వైర్లు, విద్యుత్ ఇంతవరకు ఇవ్వలేదని ప్రభుత్వం సరఫరా చేయడం లేదని చెప్పడం విడ్డూరంగా ఉంది. మెట్ట ప్రాంత వాసులు మాత్రమే వ్యవసాయ మోటార్లకు విద్యుత్ సరఫరా అడుగుతారని అటువంటి వారికి సకాలంలో విద్యుత్ మెటీరియల్స్ సరఫరా చేయకపోవడం అన్యాయమని రైతులు ఇబ్బందులు పడతారని అత్యవసరంగా మెటీరియల్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## వీఆర్ఏగా కారుణ్య నియామకం

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** మండలంలోని గ్రామ బోయల చిరువెళ్ళకు చెందిన వీఆర్ఏ యేసిపోగు శ్రీనివాసులు అక్టోబర్‌లో అనారోగ్యం కారణం చేత మరణించారు. దాంతో ఆయన కుమారుడు యేసిపోగు విష్ణువర్ధన్‌కు శుక్రవారం తహశీల్దార్ వి.సుధీర్ వీఆర్ఏ ఉద్యోగం ఇస్తూ నియామాకపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ డీఎస్ స్వరూప్, గ్రామ రెవెన్యూ అధికారిహరి బాబు పాల్గొన్నారు.



# శానిటేషన్ మస్టర్ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ

**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** బుచ్చిరెడ్డిపాళెం పట్టణంలో పారిశుధ్యం ప్రత్యేక దృష్టి సారించిన ఛైర్ పర్సన్ సుప్రజ మురళి శానిటేషన్ సిబ్బంది హాజరు నమోదు చేసే మాస్టర్ సెంటర్‌ను ఆకస్మిక తనిఖీ చేశారు. విధులకు హాజరయ్యే పారిశుధ్య కార్మికుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. అటెంటెన్స్ రిజిస్టర్ పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. వర్షాలు పడుతున్న నేపధ్యలో అంటు వ్యాధులు ప్రబలే ప్రమాదముందని పట్టణంలో శానిటేషన్ నిర్వహణ పై ప్రత్యేక దృష్టి సారించాలని సిబ్బందికి సూచించారు. రోడ్లపై చెత్త వేయకుండా ప్రజలలో అవగాహన కల్పించాలని కోరారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని పట్టణంలో పారిశుధ్య చర్యలు వేగవంతం చేయాలని కోరారు. వీలైనంత వరకు పారిశుధ్య సమస్యపై ప్రజల నుంచి ఫిర్యాదులు



రాకుండా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని మస్టర్ వద్ద విధులకు హాజరైన శానిటేషన్ సిబ్బందికి ఛైర్ పర్సన్ మోర్ల సుప్రజ మురళి ఆదేశాలు జారీ చేశారు.

# హెల్త్ అసిస్టెంట్లపై వేటు అమానుషం



**అనంతసాగరం, మేజర్‌న్యూస్ :** దశాబ్దాల నిర్విరామ వైద్య సేవలు అందించిన హెల్త్ అసిస్టెంట్లను తొలగించడం అమానుషం అని అనంతసాగరం మండల వైద్య సిబ్బంది నిరసన తెలిపారు. మండల కేంద్రమైన పీహెచ్‌సీ ఆవరణంలో శుక్రవారం ప్లకార్డులతో నిరసన నినాదాలు చేశారు. ఆరోగ్య కేంద్ర డాక్టర్ శ్రీకాంత్‌రెడ్డికి వినతిపత్రం సమర్పించారు. సందర్భంగా ఎంపీ హెచ్ఈఓ చిన్నయ్య మాట్లాడారు. 22 సంవత్సరాల పాటు సుదీర్ఘ సేవలతోపాటు కోవిడ్ సమయంలో ప్రాణాలకు తెగించి వైద్య సహాయం అందించిన ఫీల్డ్ అసిస్టెంట్లను అర్ధాంతరంగా నిలిపివేయడం దారుణం అన్నారు. ప్రాథమిక వైద్య కేంద్రాలలో ఆరోగ్య సేవ కార్యక్రమాలలో సహాయకులుగా వారు సేవలందించారన్నారు. కోర్టు ఆదేశాలు అన్న కుంటి సాకుతో ఉన్నపనంగా వారిని విధుల నుండి తొలగించడం నేడు వారి కుటుంబాలు రోడ్డున పడేలా చేసిందని మండి పడ్డారు. వారికి న్యాయం జరిగేందుకు ఆంధ్రప్రదేశ్ పీహెచ్సీ డాక్టర్స్ అసోసియేషన్, వైద్య ఉద్యోగులు తమ వంతు కృషి చేస్తామన్నారు. ఉద్యోగాలు కోల్పోయిన వారిలో 50 సంవత్సరాలు పైబడిన వారు ఉన్నారని, వారికి మరో జీవనోపాధికి ఆస్కారం లేకుండా పోయిందని ప్రభుత్వం మొండి వైఖరిని వీడి వెంటనే వారిని విధుల్లోకి తీసుకోవాలని, వారి పట్ల మానవతా దృక్పథం చూపాలని కోరారు. కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్లు, ల్యాబ్ టెక్నీషియన్ మీరా మహుద్దీన్, వైద్యశాల సిబ్బంది పాల్గొన్నారు.

# విజయవంతంగా రెవెన్యూ సదస్సులు : తహసిల్దార్ స్ఫూర్తి రెడ్డి

**కొడవలూరు, మేజర్‌న్యూస్ :** కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెం రామన్నపాలెం గ్రామాలలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రెవెన్యూ సదస్సులు విజయవంతంగా నిర్వహించామని ఈ సదస్సులో వృద్ధాప్య పెన్షన్లు అయితేనేమి వితంతు పెన్షన్లు వికలాంగుల పెన్షన్ ఇంటి స్థలాలకు దరఖాస్తులు ఇచ్చారని వాటికి త్వరితగతిన పరిష్కరిస్తామని కొడవలూరు మండల తహసిల్దార్ స్ఫూర్తిరెడ్డి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్ శ్రీలత రెవెన్యూ ఇన్స్పెక్టర్ సునీల్ విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ సుబ్రహ్మణ్యం విలేజ్ రెవెన్యూ ఆఫీసర్ ప్రియదర్శిని విలేజ్ సర్వేయర్ మహేంద్ర సుధామణి సంతోష్ తెలుగుదేశం పార్టీ




నాయకులు మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ మందిపాటి ప్రవీణ్ కుమార్ రెడ్డి మందిపాటి రమణారెడ్డి మోపూరు భక్తవత్సల రెడ్డి పాటూరు రమేష్ సిద్ధార్ధ బాబి తదితరులు పాల్గొన్నారు.

# వెంకటాపురంలో జికా వైరస్ లేదని నిర్ధారణ

● మర్రిపాడు వైద్యాధికారి గోపీనాథ్

**మర్రిపాడు, మేజర్‌న్యూస్ :** మర్రిపాడు మండలంలోని చాబోలు పంచాయితీ వెంకటాపురం గ్రామంలో ఇటీవల మూడు రోజుల నుంచి జికా వైరస్ ఉందని వదంతులు ఎక్కువగా వినిపించాయి. ఆ గ్రామానికి చెందిన ఆరేళ్ల బాలునికి జికా ఉందని అనుమానాలు వ్యక్తమవడంతో వివిధ పరీక్షల ద్వారా లేదని నిర్ధారణ అయిందని మర్రిపాడు



ప్రభుత్వ వైద్యాధికారి గోపీనాథ్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆ గ్రామంలోనే కాకుండా మర్రిపాడు మండలంలో ఎక్కడా కూడా అటువంటి వైరస్ లేదని తెలిపారు. ఒకవేళ వచ్చినప్పటికీ భయాందోళన చెందవలసిన అవసరం లేదని, ఆ వైరస్ ప్రాణాంతకమైనది కాదని పేర్కొన్నారు. ప్రజలు మాత్రం ప్రస్తుత సీజన్లో వచ్చేటటువంటి జ్వరాలు ఎక్కువగా దోమల వల్లే వస్తాయని గమనించాలన్నారు. అందువలన నివాసాలతో పాటు పరిసరాల పరిశుభ్రత పాటించాలని తెలిపారు. జ్వరాలు వచ్చిన వెంటనే వైద్యశాలకు వెళ్లి తగు పరీక్షలు చేయించుకొని జాగ్రత్తలు పడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

# వైస్సార్సీపీ అంగన్వాడీ విభాగం అధ్యక్షురాలుగా లావణ్య



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆనం విజయకుమార్ రెడ్డి నెల్లూరు నియోజకవర్గానికి చెందిన నూతనంగా నియమితులైన నెల్లూరు జిల్లా వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అంగన్వాడీ విభాగం అధ్యక్షురాలుగా పాల లావణ్య నియమితులయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆమె మర్యాదపూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలియజేశారు.

# జిల్లా వైసీపీ మహిళ విభాగం అధ్యక్షురాలుగా లక్ష్మీ సునంద రెడ్డి

**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలుగా కాకుటూరు సునంద రెడ్డి నియమితులయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ ఆనం అరుణమ్మ, నెల్లూరు రూరల్ నియోజకవర్గం వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ ఆనం విజయకుమార్



రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి వారిని సత్కరించారు. ఈ సందర్భంగా సునంద మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయానికి తమవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. అదేవిధంగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ చేపట్టబోయే ప్రతి ఒక కార్యక్రమంలో కార్యకర్తలు పాల్గొని పార్టీ బలుపు తన కృషి చేయాలని కోరారు.



# నూతన దంపతులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి

**కావలి, మేజర్‌న్యూస్ :** కావలి పట్టణం 13వ వార్డు పుల్లారెడ్డి నగర్ నందు నక్క కుమార్ వారి కుమార్తె వివాహంకు హాజరు కాలేకపోయారు. శుక్రవారం కావలికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి వారి గృహానికి వెళ్లి నూతన దంపతులను ఆశీర్వదించారు. మాజీ ఎమ్మెల్యే తోపాటు వైఎస్ఆర్సీపి నాయకులు పాల్గొన్నారు.

# నెల్లూరుపాలెంలో టీడీపీ సభ్యత్వ నమోదు

**ఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి అనం రామనారాయణ రెడ్డి ఆదేశాల మేరకు ఆత్మకూరు మున్సిపాలిటీ 23వ వార్డ్ నెల్లూరుపాలెం ఎస్టీ కాలనీలో చెరుకూరు పద్మావతమ్మ ఆధ్వర్యంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వనమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో చెరుకూరు శివప్రసాద్ నాయుడు సీహెచ్ తిరుపతి నాయుడు (తెలుగు యువత) సీహెచ్ వెంకటేశ్వర్లు నాయుడు, వి.రమేష్ పాల్గొన్నారు.



# పాడి రైతులకు ఎంతో ఉపయోగకరం గోకులం షెడ్లు : కలెక్టర్

## కుప్పంలో మినీ గోకులం షెడ్ల నిర్మాణాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్, కడా పిడి



**శాంతిపురం, మేజర్‌న్యూస్ :** పాడి రైతులకు గోకులం షెడ్లు ఎంతో ఉపయోగకరమని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కుప్పం, గోపాన పల్లి, దాసేగానూరు ల్లో పాడి రైతులతో గోకులం షెడ్ ల నిర్మాణ పురోగతి, డ్రిప్ పరికరాల ద్వారా సాగు పద్ధతులను కడా పి డి వికాస్ మర్మత్ తో కలసి పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతులకు గోకులం షెడ్ల నిర్మాణం కొరకు రాయితీతో నిధులు మంజూరు చేయడం జరుగుతున్నదని తెలిపారు. ప్రతి రైతు వ్యవసాయంతో పాటు పశువుల పోషణతో జీవనం సాగిస్తారని వ్యవసాయంలో లోటుపాట్లు ఉన్నప్పటికీ పాడి పశువుల పెంపకం ద్వారా రైతులకు ఎంత మేలు జరుగుతోందని తెలిపారు. అలాంటి పశువులకు షెడ్ల నిర్మాణం చేపట్టి వాటి ఆరోగ్య పరిరక్షణకు అవసరమైన చర్యలు చేపట్టడంలో భాగంగా షెడ్లు మంజూరైన రైతులు గోకులం షెడ్లను త్వరితగతిన నిర్మించి పూర్తి చేసుకోవాలన్నారు. ప్రభుత్వం నిర్ణయించిన నమూనా మేరకు షెడ్ల నిర్మాణం చేపట్టాలన్నారు. బిందు తుంపర్ల సేద్య పరికరాలను వినియోగించి తక్కువ నీటితో సాగు చేసేందుకు ఉపయుక్తమయ్యే ఈ పరికరాలను రైతుల సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ పర్యటనలో భాగంగా దాసేగానూరు లో డ్రిప్ ఇరిగేషన్ పద్ధతిలో పంట సాగు చేస్తున్న వెంకటాచలం పొలం ను పరిశీలించి అతని పొలంలోనే రూఫ్ లెవెల్ వరకు ఉన్న షెడ్ల నిర్మాణంలో పరిశీలించారు. మంకల్ దొడ్డి లో పూర్తయిన గోకులం షెడ్డును పరిశీలించగా తనకు ఆరు ఆవులు ఉన్నాయని ఈ షెడ్డు నిర్మాణం ద్వారా మాకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నదని రైతు కలెక్టర్ కు వివరించారు.

# టీడీపీ శాశ్వత సభ్యత్వం తీసుకున్న లక్కమనేని మధుబాబు



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** శ్రీకాళహస్తి పట్టణం తెలుగుదేశం పార్టీ నాయకులు లక్కమనేని మధుబాబు లక్ష రూపాయలు చెల్లించి తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వం స్వీకరించారు. శ్రీకాళహస్తి పట్టణం 22 వార్డు పరిధిలో లక్కమనేని మధుబాబు ఆధ్వర్యంలో వెలంపాళెం వద్ద పండుగ వాతావరణంలో శుక్రవారం తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా లక్కమనేని మధు రూ. లక్ష చెల్లించి శాశ్వత సభ్యత్వాన్ని ఎమ్మెల్యే చేతుల మీదుగా సభ్యత్వ రశీదును అందుకుని ఆదర్శంగా నిలిచారు. అనంతరం మధుబాబు పనితీరు, సేవాభావాన్ని ఎమ్మెల్యే అభినందించారు. ముక్కుసూటిగా తన అభిప్రాయాలను వ్యక్తపరచడం మధుకు అలవాటని చెప్పారు. వైసీపీలో ఉంటూ ఆ పార్టీ అరాచకాలు జీర్ణించుకోలేక టిడిపిలో చేరారని తెలిపారు. ఆదర్శ భావాలతో నిండిన తెలుగుదేశం పార్టీలో ఈరోజు శాశ్వత సభ్యత్వం తీసుకుని ఆదర్శంగా నిలిచారని చెప్పారు. మధుబాబు చేస్తున్న సేవలకు గుర్తింపుగా సముచితస్థానం కల్పిస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఇతర పార్టీల నుంచి పలువురు పెద్ద ఎత్తున మధుబాబు ఆధ్వర్యంలో టీడీపీ సభ్యత్వం తీసుకున్నారు. వారందరినీ ఎమ్మెల్యే పార్టీలోకి ఆహ్వానించి అభినందించారు. అనంతరం ఎమ్మెల్యేని పూలమాలతో శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రంగనేని చెంచయ్య నాయుడు, టిడిపి పట్టణ అధ్యక్షులు విజయకుమార్ నాయుడు, మాజీ కౌన్సిలర్లు , రవీంద్రబాబు, ఇందిరా పవర్, మహబూబ్ బాషా, టిడిపి సాంస్కృతిక రాష్ట్ర కార్యనిర్వకులు నెమలూరు బుజ్జి, వజ్రం కిషోర్, జనసేన యువ నాయకులు మాధవ మహేష్, టిడిపి యువ నాయకులు సాలపాక్షి నవీన్, సోము, పవన్, గిరి, దశరథ, మదన్ నాయుడు, ఐటిడిపి నియోజకవర్గ బాధ్యులు ఖాదర్, బాలాజీ రెడ్డి, ప్రవీణ్, 22వ వార్డు ప్రజలు, యల్లంపాలెం యువత, తదితరులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జిలా మహిళ సమాఖ్య నూతన కార్యవర్గం ఎన్నిక



**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్ :** జిల్లా మహిళా సమాఖ్య నూతన కార్యవర్గ ఎన్నిక శుక్రవారం చిత్తూరు డిఆర్‌డిఎ పీడీ శ్రీదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. చిత్తూరులోని డిఆర్డిఏ సమావేశ మందిరంలో డిఆర్‌డిఏ జిల్లా సమాఖ్య 21వ వార్షిక మహాసభను నిర్వహించారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గాన్ని సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా సమాఖ్య నూతన అధ్యక్షురాలుగా ప్రమీల కార్యదర్శిగా కార్తీ, కోశాధికారిగా ప్రసన్న, ఉప కార్యదర్శిగా గౌతమి, ఉపాధ్యక్షురాలుగా చిన్న రెడ్డమ్మ, వ్యవస్థాపక సభ్యులుగా సుమలత, సరసమ్మ, ప్రభావని, ప్రభావతి, మహేశ్వరి, రజియా, శిరీషలను ఎన్నుకున్నారు. నూతనంగా ఎన్నికైన వారికి డిఆర్‌డిఏ పిడి, అధికారులు అభినందించి శుభాకాంక్షలు తెలిపారు.

## రెవెన్యూ సదస్సులతోనే భూ సమస్యలు పరిష్కారం



**పుంగనూరు, మేజర్‌న్యూస్ :** గ్రామ రెవెన్యూ సదస్సులో రెవెన్యూ భూ మస్యలను సులభతరంగా పరిష్కరించుకోవడానికి అనువైన వేదిక రెవెన్యూ సదస్సు అని ఆవేదికను గ్రామస్థాయిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రైతులను శుక్రవారం గుడిసిబండ పంచాయతీలో నిర్వహించిన రెవెన్యూ సదస్సు నందు తాసిల్దార్ రాము కోరారు. రెవెన్యూ సదస్సుల ఏర్పాటు చేయడం వల్ల రైతులకు కలిగే ప్రయోజనాలు గూర్చి ప్రజలకు వివరించారు. రైతుల నుంచి అర్జీలు స్వీకరించి చిన్నచిన్న సమస్యలు ఉన్న వాటిని అక్కడికక్కడే పరిష్కరించారు. కార్యక్రమంలో ఆర్‌ఐ పనింద్ర కుమార్, జగదీష్, పంచాయతీ సెక్రటరీలు, విఆర్ ఓ లు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## పెరటికోళ్ల పెంపకంతో ఆర్థికాభివృద్ధి : బొజ్జల రిషితారెడ్డి



**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్ :** పెరటి కోళ్ల పెంపకంతో మహిళలు అదనపు ఆదాయం పొంది ఆర్థికాభివృద్ధి సాధించవచ్చునని శ్రీకాళహస్తి ఎమ్మెల్యే సతీమణి బొజ్జల రిషితా రెడ్డి తెలిపారు. శ్రీ వెంకటేశ్వర వెటర్నరీ యూనివర్సిటీ వారి ఆధ్వర్యంలో ప్రభుత్వం తరపున పెరటి కోళ్లను వెటర్నరీ అధికారులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. పెరటి కోళ్ల పెంపకంతో మహిళలు అదనపు ఆదాయం పొంది ఆర్థికాభి వృద్ధి సాధించవచ్చునన్నారు. నిరుపేదలను ఆర్థికంగా బలోపేతం చేయడా నికి కూటమి ప్రభుత్వం పలు పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. గ్రామీణ నిరుద్యోగ యువతకు పెరటి కోళ్ల పెంపకం అధిక లాభదాయకంగా ఉంటోందని తెలిపారు. అవకాశాన్ని నిరుద్యోగ యువత, మహిళలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

### డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో..

## 42 మందికి రూ.4.2 లక్షల జరిమానా

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** తిరుపతి పట్టణ పరిధిలో ట్రాఫిక్ నిబంధనలను ఉల్లంఘిస్తూ వాహనాలు నడిపిన డ్రైవర్ల పై ట్రాఫిక్ పోలీసు వారు డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులను నమోదు చేసి 42 మంది ముద్దాయిలను 4వ అడిషనల్ జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ కోర్టు తిరుపతి నందు హాజరు పరచగా జడ్జి గ్రంధి శ్రీనివాస్ ఒక్కొక్కరికి 10వేల చొప్పున మొత్తం 42 మందికి రూ: 4,20,000ల జరిమానా విధించారు. ఈ సంవ్సరంలో 1 కోటి 31 లక్షల 30వేలు డ్రంకెన్ డ్రైవ్ వల్ల జరిమానా ప్రభుత్వానికి చేరింది. తిరుపతి ట్రాఫిక్ పోలీసుల పనితీరును జిల్లా ఎస్పీ ఎల్.సుబ్బరాయుడు అభినందించినారు. తిరుపతి నగర ప్రజలకు ట్రాఫిక్ సమస్య తలెత్తకుండ బాధ్యత తో విధులు నిర్వర్తించాలని సూచించారు.

### లఅమిత్‌షాపై తప్పుడు పోస్ట్ చేసిన వారిపై

## కేసు నమోదు చేయాలని ఫిర్యాదు




**కార్వేటినగరం, మేజర్‌న్యూస్ :** కేంద్ర హెూం మంత్రి అమిత్ షాపై సోషల్ మీడియాలో తప్పుడు పోస్ట్ చేసిన వారిపై కేసు నమోదు చేయాలంటూ స్థానిక పోలీస్ స్టేషన్లో మండల పార్టీ అధ్యక్షులు రాజశేఖర్ యువరాజు ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర మంత్రి అమీషా కించపరుస్తూ శ్రద్ధాంజలి ఫోటోను సోషల్ మీడియాలో పెట్టిన వారిపై కేసు నమోదు చేయాలని, కేంద్ర హెూంమంత్రికి ప్రాణహాని ఉందని రక్షణ కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాజేంద్ర, రోహిత్ వర్మ తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 22న కబడ్డీజట్టు ఎంపిక

**పుంగనూరు, మేజర్‌న్యూస్ :** ఉమ్మడి చిత్తూరు జిల్లాలో బాల, బాలికల జూనియర్స్ కబడ్డీ జట్టు ఎంపిక ఈనెల 22న పుంగనూరులోని ఎంఎస్ క్లబ్ ఆవరణంలో జరుగుతుందని చిత్తూరు జిల్లా కబడి అసోసియేషన్ అధ్యక్షులు కేసి మాధవమూర్తి ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎం.గంగాధర్ తెలిపారు వారు మాట్లాడుతూ.. ఇందులో పాల్గొనవలసిన బాలురు 70 కేజీలు బరువు కంటే తక్కువ ఉండాలని బాలికలు 65 కేజీల లోపు బరువు కలిగి ఉండాలని 12-10-2005 తర్వాత జన్మించిన వారు అర్హులన్నారు ఎంపికైన జట్టు కర్నూల్ లోని కె ఈ ఫామ్ హౌస్‌లో జరుగు మోపురి రంగా 50వ బాల,బాలికల అంతర్జాతీయ కబడ్డీ పోటీల్లో పాల్గొనడానికి ఎంపిక అవుతారన్నారు ఈ జట్ల ఎంపి తోట రామచంద్ర ఆధ్వర్యంలో జరుగుతుందన్నారు.

## భూ సమస్యల పరిష్కారానికే రెవిన్యూ సదస్సులు



**కార్వేటి నగరం, మేజర్‌న్యూస్ :** గ్రామాల్లో భూ సమస్యల సత్వర పరిష్కార కోసమే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు తాసిల్దార్ నాగరాజు అన్నారు. కార్వేటినగరం మండలం ఎర్రమ రాజు పల్లి రెవెన్యూ గ్రామ సభలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక నిర్వహిస్తున్న రెవెన్యూ శాఖలను ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు, పట్టాదారు పాసుపుస్తకాలు, ప్రభుత్వ గృహాలు కోసం, భూతగాదా, రేషన్ కార్డు మార్పిడి, వంటి సమస్యలను అప్పటికప్పుడే రెవిన్యూ సదస్సులో పరిష్కారం అవుతుంది అన్నారు. ఈ గ్రామంలో ఎనిమిది అర్జీలు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచి చిన్నబ్బారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు రాధికా ధనంజయ రెడ్డి, డిప్యూటీ తాసిల్దార్ త్యాగరాజు, సబ్ రిజిస్టర్ సత్య ప్రసాద్ ఆర్ ఐ కిరణ్ కుమార్, మండల సర్వేర్ బాబు, వీఆర్వో అనిల్, అన్ని శాఖల అధికారులు, తెలుగుదేశం పార్టీ నాయకులు బాబు, హేమాద్రి రెడ్డి, నిత్యానంద రెడ్డి, నీలా రెడ్డి, శేఖర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలతో గృహ నిర్మాణాలను పూర్తిచేయండి



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ నియమ నిబంధనల మేరకు గృహ గృహ నిర్మాణ పనులను వేగవంతం చేసి పూర్తిచేయాలని పెద్దపంజని ఎంపీడీవో బాలాజీ అన్నారు. లబ్ధిదారులకు అవగాహన కలగజేసే కార్యక్రమంలో భాగంగా శుక్రవారం లింగాపురం పంచా యతీలో ఎంపీడీవో బాలాజి పర్యటించారు. ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వివిధ సచివాలయల పరిధిలోని గృహ నిర్మాణ లబ్ధిదారులకు ఇళ్ల నిర్మాణాలను వేగవంతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కల్పించారు.

## వాహనాలు తనిఖీ



**పుంగనూరు, మేజర్‌న్యూస్ :** పట్టణ పరిధిలోని భగత్ సింగ్ కాలనీ సమీపంలో ఏఎస్ఐ దాము తమ బృందంతో కలిసి శుక్రవారం వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్లు ధరించాలని వాహనాలకు సంబంధించిన రికార్డులను తమవద్ద అందుబాటులో ఉంచుకోవాలన్నారు.

## ఎల్‌ఏపిలో ఘనంగా సైన్స్ అండ్ సోషల్ ఎక్స్‌ఫో

**గూడూరు, మేజర్‌న్యూస్:** చిల్లకూరు శారదనగర్‌లో ఉన్న లిటిల్ ఏంజెల్స్ పబ్లిక్ పాఠశాలలో శుక్రవారం సైన్స్, సోషల్ ఎక్స్‌ఫో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రతి సంవత్సరం విద్యార్థుల్లో సృజనాత్మకత వెలికి తీసేందుకు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు రూపొందించిన సైన్స్, సోషల్ ఎగ్జిబిట్లను విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తిలకించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సురేష్ రెడ్డి మాట్లాడుతూ లిటిల్ ఏంజెల్స్ పబ్లిక్ పాఠశాలలో చదువులోనే కాకుండా విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసేందుకు అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, అందులో భాగంగా నేడు, రేపు పాఠశాలలో ఎక్స్పో కార్యక్రమాలు జరుగుతాయని తెలియజేశారు. ఈకార్యక్రమంలో ఎల్‌ఎపి కరస్పాండెంట్ శ్రీకాంత్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## ఇజ్రాయేల్ కుమార్‌కు నాయకుల శుభాకాంక్షలు




**గూడూరురూరల్, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా తెలుగుదేశం పార్టీ క్రిస్టియన్ సెల్ అధ్యక్షులు, తాతపూడి ఇజ్రాయెల్ కుమార్‌కి తెలుగుదేశం నాయకులు జన్మదిన శుభాకాంక్షలు తెలియచేశారు. శుక్రవారం ఉదయం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇజ్రాయెల్ కుమార్‌కి ఆ ప్రభువు ఆయురారోగ్యాలు, ఇవ్వాలని మనస్ఫూర్తిగా కురుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నాయకులు, కార్యకర్తల నడుమ కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధికార ప్రతినిధి, బిల్లు చెంచు రామయ్య, మైనారిటీ సెల్ నియోజక వర్గం అధ్యక్షులు అబ్దుల్ రహీమ్స్, సాంస్కృతిక విభాగం జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసంశెట్టి, పట్టణ ఉపాధ్యక్షులు అరికట్ల మస్తాన్ నాయుడు, నటశేఖర్, ఉమశంకర్, కేశవ్, అశోక్, రమేష్, చాన్ బాషా, అశోక్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా టిఎంఆర్ డైరెక్టర్ విజయలక్ష్మి జన్మదిన వేడుకలు

**- 100 మంది పేద మహిళలకు దుస్తులు పంపిణీ**




**చిట్టమూరు మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని కొత్తగుంట తంబిరెడ్డి మనోహర్ రెడ్డి విద్యాసంస్థల డైరెక్టర్ టి విజయలక్ష్మి జన్మదిన వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పలువురు ప్రముఖులు, ముఖ్యులు, ఉపాధ్యాయులు బొకేలు అందజేసి, శాలువాలతో సన్మానించి, సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆమె పుట్టినరోజు సందర్భంగా పేదలకు భోజనాలు పెట్టి, వస్త్ర దానాలు చేశారు. విద్యార్థులకు సామాజిక సేవా కార్యక్రమాల పట్ల మక్కువ, అవగాహన పెరిగేలా పాఠ్యాంశంలోని కుసుమోపదేశం కార్యక్రమాన్ని విద్యార్థులతో నిర్వహించారు. పలు రకాల పుష్పాలు సేకరించి బొకేలు, మాలలతో పాఠశాలను విద్యార్థులు అందంగా తీర్చిదిద్దారు. 100 మంది పేద గిరిజన మహిళలకు చీరలు, దుప్పట్లు పంపిణీ చేశారు. విద్యాసంస్థల ఆవరణంలో మొక్కలు నాటారు. పాఠశాల ఆవరణాన్ని రంగవల్లులతో తీర్చి దిద్దడంతో కాంతులీనగా హర్షధ్వానాల నడుమ పుట్టినరోజు శుభాకాంక్షలు వెల్లువెత్తగా విజయలక్ష్మి కేకును కట్ చేసి, పంచి పెట్టారు. తన పుట్టిన రోజును ఓ పండుగలా జరిపిన ప్రతి ఒక్కరికీ తంబిరెడ్డి విజయలక్ష్మి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ తంబిరెడ్డి మనోహర్ రెడ్డి, ప్రిన్సిపాల్ రహంతుల్లా,మేనేజర్ శ్రీ ఆశ శ్రీనివాసులు, తెలుగు ఉపాధ్యాయినిలు అపర్ణ,వర లక్ష్మి,వాణి, ఉపాధ్యాయలు, సిబ్బంది పాల్గొన్నారు.

## రెవెన్యూ సదస్సుకు 101 పిర్యాదులు

**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** మండల లోని దిగువపల్లి సచివాలయం వద్ద జరిగిన రెవిన్యూ సదస్సుకు డిప్యూటీ తాహశిల్దార్ మాధవి హాజరైనారు. ఈ సందర్భంగా డిప్యూటీ తాహశిల్దార్ మాట్లాడుతూ భూసమస్యల పరిష్కారమే ధ్యేయంగా భూములకు,కుల ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ, సర్వే సంబంధించిన సమస్యలను పరిష్కరించే దిశలో ఒక నిర్దేశిత ప్రణాళికతో రెవెన్యూ సదస్సులను నిర్వహించడానికి షెడ్యూల్ తయారు చేశామని పేర్కొన్నారు. ఈ సదస్సుల సందర్భంగా సంబంధిత శాఖల అధికారుల బృందం ప్రతి రెవెన్యూ గ్రామాన్ని సందర్శించి ఫ్రీహోల్డ్ మరియు సెక్షన్ 22ఏ తదితర రెవెన్యూ సమస్యలను పరిష్కరించే దిశలో అధికార యంత్రాంగం గ్రామ స్థాయిలో అందుబాటులో ఉండి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. గ్రామస్తుల నుండి పిర్యాదులు స్వీకరించారు.మొత్తం 101 పిర్యాదులు అందాయని ఆవిడ తెలియజేశారు.ఈ కార్యక్రమం లో స్థానిక తెలుగుదేశం నాయకులు బోయకొండ సుబ్రమణ్యం(సుబ్బు), రెవిన్యూ ఇన్స్పెక్టర్ భారతి,మండల సర్వేయర్ గుణశేఖర్, విఆర్ఓలు ఈశ్వరయ్య, మల్లికార్జునరెడ్డి, వెంకట్రమణ,రవినాయక్,విజయకుమార్ రెడ్డి,శ్రీజ, మంజుల,రెడ్డెప్ప,జ్యోతి,సుప్రియ ,సుగుణమ్మ,యశోధ,సర్వేయర్లు,మణి,మోహన్ సిబ్బంది, దేవాదాయ శాఖ,అటవీ శాఖ,రిజిస్ట్రేషన్ శాఖ, రెవిన్యూ సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు.




## పలమనేరులో విద్యుత్తుకు అంతరాయం

**పలమనేరు మేజర్ న్యూస్ :** పట్టణంలో నేడు(మూడో శనివారం) విద్యుత్తు 220కే వి ఏ ట్రాన్సకో సబ్ స్టేషను అదనపు బస్ బర్ ఏర్పాటు చేయడం వలన ఆదివారం ఉదయం 8.30గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటవరుకు విద్యుత్తు సరఫరా ఆఫ్ చేయడం జరుగుతుంది. పలమనేరు టౌన్, రూరల్ పలమనేరు మండలం, గంగవరం, బైరెడ్డి పల్లె మండల ప్రజలు వినియోగదారులు విద్యుత్ అంతరాయంనకు సహకరించగలరని సి.చిన్నప్పఒక ప్రకటనలో తెలిపారు.



## ఏపీఎస్ ఆర్టీసీ కార్గో సేవల డోర్ డెలివరీ సౌకర్యాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి: కలెక్టర్

**తిరుపతి బ్యూరో,మేజర్ న్యూస్ :** తిరుపతి జిల్లాలో రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వారు ప్రజలకు మరింత చేరువగా కార్గో సేవలను అందించుటకు డోర్ డెలివరీ సౌకర్యాన్ని అందుబాటులోకి తెచ్చిందని, ప్రజలు ఈ సేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. శుక్రవారం మధ్యాహ్నం స్థానిక జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ వారు ప్రవేశపెట్టిన డోర్ డెలివరీ సౌకర్యానికి సంబంధించిన బ్యానర్ ను, కరపత్రాలను జిల్లా కలెక్టర్ గారు సంబంధిత అధికారులతో కలిసి విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఏపీఎస్ ఆర్టీసీ ప్రజలకు మరింత చేరువగా కార్గో సేవలను అందించుటకు డోర్ డెలివరి సౌకర్యాన్ని రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తూ తిరుపతి జిల్లాలోని పలు ప్రదేశాల్లో అందుబాటులోకి తెచ్చిందని తెలిపారు. 50 కేజీల బరువు వరకు బుకింగ్ చేసిన "డోర్ డెలివరి" పార్సల్, కొరియర్లను వినియోగదారుని ఇంటి వద్దకు నేరుగా చేర్చబడుతాయని తెలిపారు. పార్సల్ కౌంటర్ నుండి 10 కిలోమీటర్ల పరిధిలో ఈ "డోర్ డెలివరి" సేవలను అందించబడతుందని అన్నారు. ఈ అవకాశాన్ని వినియోగించుకుని కార్గోని ఆదరించవలసినదిగా ఈ సేవలు ప్రస్తుతం తిరుపతి జిల్లాలోని శ్రీకాళహస్తి, తిరుపతి, వెంకటగిరి, పుత్తూరు లలో అందుబాటులో ఉన్నవని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో తిరుపతి డిపో మేనేజర్ బాలాజీ, బస్ స్టేషన్ మేనేజర్ డిఆర్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.




## క్రీడల్లోనూ విద్యార్థులు రాణించాలి: ఎమ్మెల్యే ఆరణి

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లోనూ రాణించాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు కోరారు. రాష్ట్రంలో క్రీడారంగం అభివృద్ధికి ప్రభుత్వం ఎనలేని ప్రాధాన్యత ఇస్తోందని ఆయన చెప్పారు. 27వ ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ బాయ్స్ రీజనల్ మీట్ ను పాలిటెక్నిక్ కళాశాలలో శుక్రవారం ఉదయం ఎమ్మె ల్యే ప్రారంభించారు. పోటీలను జాతీయ జెండాను ఆవిష్కరించి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యార్థులు చదువుతో పాటు క్రీడలుకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. క్రీడల పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ లు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నా రని, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అక్కడ అమ్మాయి...ఇక్కడ అబ్బాయి సినిమా నుంచి కూడా యువతలో క్రీడా స్ఫూర్తిని నింపారని ఆయన చెప్పారు. రాష్ట్రంలో ప్రపంచస్థాయి ఏషియన్ స్పోర్ట్స్, 2026 ఒలంపిక్ స్పోర్ట్స్ , 2028 కామనవెల్త్ క్రీడలను నిర్వహించకలిగిన క్రీడా సముదాయాలను నిర్మించాలనేది మన ప్రభుత్వ లక్ష్యమని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మేయర్ డాక్టర్ శిరీషా, చిత్తూరు జిల్లా క్రికెట్ అసోషియేషన్ అధ్యక్షులు విజయ్ కుమార్, సాంకేతిక విద్యా శాఖ జాయింట్ డైరక్టర్ నిర్మల్ కుమార్ ప్రియా, ప్రిన్సిపల్ ద్వారకానంద రెడ్డి, పిజికల్ డైరక్టర్ రాజీవ్, స్టేట్ ఫిజికల్ డైరక్టర్ నాగేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.




## మొలకలపూడిలో 10 మద్యం బాటిల్ పట్టివేత

**వాకాడు మేజర్‌న్యూస్ :** వాకాడు ఎక్సైజ్ అండ్ ప్రొఫెషన్ స్టేషన్ పరి ధిలోని చిట్టమూరు మండలం మొలకలపూడి గ్రామంలో శుక్రవారం కమతం చంద్రశేఖర్ వద్ద 10 మద్యం బాటిల్ లను వాకాడు ఎక్సైజ్ సీఐ ప్రసాద్, గూడూరు స్క్వాడ్ అధికారులు కలిసి దాడి చేసి పట్టుకున్నారు. స్థానికులు సమాచారం మేరకు మొలకలపుడిలో కమతం చంద్రశేఖర్ అక్రమంగా బెల్ట్ షాపు నిర్వహిస్తున్నారని కలిసి దాడి చేశారు, అతని వద్ద మద్యం 10 బాటిళ్లను స్వాదినపరుచుకొని కేసు నమోదు చేసే అరెస్ట్ చేశారు. ఈ దాడుల్లో గూడూరు స్క్వాడ్ సీఐ బాలకృష్ణ, పి వెంకటేశ్వర్లు, రమణయ్య,సిబ్బంది తదితరులు ఉన్నారు.



**డ్రగ్స్ పై విద్యార్థులకు అవగాహన :** ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ స్టేషన్ పరిది కోటలోని ప్రగతి విద్యానికేతన్‌లో విద్యార్థిని విద్యార్థులకు డ్రగ్స్ పైశుక్రవారం అవగాహన కల్పించారు. విద్యార్థులు దశలోనే చదువు పట్ల ఆశక్తితో చదవాలని ఉన్నత శిఖరాలను అందుకోవాలని అన్నారు, విద్యార్థిని విద్యార్థులు మాదక ద్రవ్యాలను నివారించాలన్నారు, ఎవరైనా వాటి ప్రలోభాలకు లోనైతే తమ దృష్టికి తీసుకురావాలని ఎక్సైజ్ సీఐ ప్రసాద్ విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో గూడూరు స్పాడ్ సిఐ బాలకృష్ణ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పి వెంకటేశ్వర్లు, రమణయ్య, వెంకటసుబ్బయ్య, శ్రీనివాసులు, ప్రగతి కాలేజీ స్టాప్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వైష్ణవీ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు

**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** మండలంలోని పుదిపట్లలో వెలసివున్న వైష్ణవీ దేవి ఆలయం లో రాహుకాలం సందర్భంగా ప్రత్యేక పూజలు ,అభిషేకాలు నిర్వహిం చారు. అర్చకురాలు శ్రావణి ఉదయాన్నే ఆలయం లోని ఆంజనేయ స్వామి వారిని,వైష్ణవి దేవి అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి పంచామృతాభిషేకాలు చేశారు.అశేష సంఖ్య లో భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు.అమ్మవారిని దర్శించుకున్న భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమం లో ఆలమ నిర్మాణ దాత వినోద్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.



## రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి

**వాకాడు మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెవెన్యూ సదస్సులలో భూ సమస్యలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దార్ రామ య్య కోరారు. శుక్రవారం మండలంలోని కొండాపురంలో రైతు భరోసా కేంద్రంలో రెవెన్యూ సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టిడిపి సీనియర్ నాయకుడు తుమ్మల మోహన్ నాయుడు సందర్భంగా మోహన్ నాయుడు మాట్లాడుతూ పంచాయతీలో భూ సమస్యలు ఉన్నాయని, ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి అధికారులు రైతులకు న్యాయం చేయాలన్నారు. ముఖ్యంగా దారి సమస్యలు ఎన్నో ఏళ్లగా ఉందని పరిష్కరించాలని అధికారులను కోరారు. తహశీల్దార్ మాట్లాడుతూ కొండాపురం, కాశీపురం పంచాయతీలలో ఎలాంటి భూ సమస్యలు ఉన్న, భూ సమస్యల మీద అర్జీలు తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. కాగా వడ్డి పాలెం గ్రామంలోని రహదారి సమస్యను నాయకులు మోహన్ నాయుడు, గ్రామస్తులు సమక్షంలో రహదారిని పరిశీలించి ఎవరికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా రహదారి ఏర్పాటు చేయాలని తహశీల్దార్ సూచించారు. ఈ రెవెన్యూ సదస్సులో మండల స్పెషల్ ఆఫీసర్ నాగమల్లేశ్వరరావు, మండల సర్వేయర్లు శకుంతల, కీర్తి, నాయకులు రత్నయ్య, ఈఓ పిఆర్‌డి ఉమామహేశ్వర రావు, ఇన్చార్జి విఆర్ఓ కాటమ్మ, రెవెన్యూ సిబ్బంది, వివిధ శాఖల సిబ్బంది తదితరులు ఉన్నారు.



## శ్రీసిటీ కంపెనీ బస్సు యాజమాన్యానికి సిఐ సూచనలు



**తడ, మేజర్ న్యూస్:** శ్రీసిటీ సెజ్ నుండి వివిధ పరిశ్రమలకు చెందిన ఉద్యోగస్తులు ప్రయాణించే బస్సులు సూళ్లూరుపేట పట్టణం లోకి వచ్చే బస్సు యాజమాన్యం, డ్రైవర్లు తో శుక్రవారం సూళ్లూరుపేట సిఐ పి మురళీకృష్ణ శ్రీ సిటీలో సమావేశం నిర్వహించారు. అనంతరం సిఐ మాట్లాడుతూ సూళ్లూరుపేట పట్టణంలో బస్ పార్కింగ్, ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా బస్సులు నడపాలని సూచించారు. ఈ నెల 23వ తేదీ (సోమవారం) నుండి ప్రయోగత్మకంగా 10రోజుల పాటు చెంగాళమ్మ ఆలయం ముఖద్వారం వైపు నుండి కాకుండా హోలీ క్రాస్ జక్షన్ నుండి సూళ్లూరుపేట పట్టణం లోకి అన్ని పరిశ్రమల బస్సులు లోపలకి మరియు బయటకు వెళ్లే విషయాలు పై చర్చించారు. వీటిని ఎవరైనా అతిక్రమించిన చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. పై కార్యక్రమంలో శ్రీసిటీ సిఐ, సూళ్లూరుపేట ఎస్సై వి బ్రహ్మనాయుడు, తడ ఎస్ఐ కె .కొండప్ప నాయుడు, శ్రీసిటీ సెక్యూరిటీ ఆఫీసర్ రమేష్, అన్ని పరిశ్రమల బస్సు యాజమాన్యం, డ్రైవర్లు పాల్గొన్నారు.

# యూరియా కోసం రైతులు పడిగాపులు

**బుచ్చిరెడ్డిపాలెం, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా బుచ్చిరెడ్డి పాలెంలో యూరియా కోసం రైతులు పడిగాపులు కాయాల్సిన పరిస్థితి ఏర్పడింది. ప్రైవేట్ దుకాణాల్లో విరివిగా దొరుకుతున్న యూరియా ప్రభుత్వ రంగ సంస్థలైన కో ఆపరేటివ్ బ్యాంకుల్లో దొరకకపోవడం పై రైతుల్లో విస్మయం కలిగిస్తుంది. ప్రభుత్వం, ప్రైవేట్, ప్రభుత్వ దుకాణాలకు ఎరువులు కేటాయింపులు సరిసమానంగా ఇస్తుంది. కేటాయించబడిన యూరియా నిబంధనలు ప్రకారం 50శాతం కో ఆపరేటివ్ బ్యాంకులు, సహకార సంఘాలు ద్వారా రైతులకు అందిస్తారు. మిగిలిన 50శాతం ఫర్టిలైజర్ షాపులకు ప్రభుత్వం కేటాయిస్తుంది. ఫర్టిలైజర్ షాపుల్లో కొందరు ఎమ్మార్పీ ధరలను అమలుచేయకపోవడం, యూరియాకి డీఏపీకి లింకు పెట్టడం వల్ల రైతులు ప్రభుత్వ దుకాణాలను ఆశ్రయిస్తున్నారు. దీంతో ప్రభుత్వ కో ఆపరేటివ్ బ్యాంకుల్లో, సొసైటీలలో ఎమ్మార్పీ ధరలను అమలు చేయడం, కావలసిన యూరియా అందించడంతో డిమాండ్ పెరిగిపోయింది. ఈ నేపథ్యంలో రైతులు కో ఆపరేటివ్ సొసైటీ లలో యూరియా కోసం ఎగబడుతున్నారు. దీంతో బుచ్చిరెడ్డిపాళెంలో యూరియా డిమాండ్ ఏర్పడింది. ఎమ్మార్పీ ధరలో నియంత్రణ చేయాల్సిన అధికారులు సరైన చర్యలు తీసుకోకపోవడంతో రైతులు ఇబ్బంది పడాల్సి వస్తుందని వాపోతున్నారు.




# అయ్యప్ప గుడిలో మండల పూజలు





**నెల్లూరు కల్చరల్, మేజర్‌న్యూస్ :** స్థానిక వేదయపాలెంలో వేంచేసియున్న వేద శాస్త్ర స్వామిఅయ్యప్ప స్వామి దేవస్థానంలో అయ్యప్ప స్వామి వారికి కేరళ సాంప్రదాయ కార్తీకమాస మండల పూజలు శుక్రవారం ఘనంగా జరిగింది. ఉదయం పాలాభిషేకం, మహాగణపతి హెూమం, ఉష పూజ, నవకాభిషేకం, ఉచ్ఛపూజ, శ్రీ వేలి ఉత్సవం, సాయంత్రం మహాదీపారాధన, భగవతి సేవా, అత్తాళ్ళ పూజ, శ్రీ వేలీ ఉత్సవం, పడి కర్పూరం, హరివరాసనం, కార్యక్రమాలు కేరళ తంత్రులచే ఘనంగా జరిగాయి. మండల పూజలకు గాలి బాబు నాయుడు గిరిజమ్మ దంపతులు దంపతులు, మధ్యాహ్నం అన్నదానం ఉభయకర్తలుగా నంబూరు రవీంద్ర కుమార్ జయలక్ష్మి దంపతులు యాకశిరి నాగ శేఖర్ ఇందిరా దంపతులు యాకసిరి పనిరాజ్ దేవసేన దంపతులు రాత్రి అయ్యప్ప స్వాములకు భిక్షా కార్యక్రమానికి ఉపయోగతలుగా ఆకుల కోటేశ్వరరావు తిరుప తమ్మ దంపతులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు గూడల శేషగిరిరావు, కార్యదర్శి కత్తుల వెంకటరత్నం, కోశాధికారి గడ్డం రత్నయ్య, కత్తి మోహన్ రావు, గడ్డం విజయకుమార్, పావలా ప్రసాదు పలువురు అయ్యప్ప స్వాములు భక్తులు పాల్గొన్నారు.

# జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభం



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** నెల్లూరు జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నూతన కార్యాలయాన్ని శుక్రవారం పొదలకూరు రోడ్డులో జడ్పీ చైర్మన్ ఆనం అరుణమ్మ ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి జిల్లాలో ఉన్న ముఖ్యమైన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఉమ్మడి నెల్లూరు జిల్లాకు సంబంధించిన నియోజకవర్గ ఇన్చార్జులు పాల్గొన్నారు. ఎంతో అట్టహాసంగా ప్రారంభమైన పార్టీ కార్యాలయంలో తొలి విలేకరుల సమావేశాన్ని విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. జిల్లాలో పార్టీ అభివృద్ధికి ప్రతి ఒక్క కలిసికట్టుగా పనిచేయాలని సూచించారు. ఉమ్మడి నెల్లూరు జిల్లాలో రాబోయే ఎన్నికల్లో ఈ పార్టీ కార్యాలయం నుండే పదికి పది సీట్లు సాధిస్తామని తెలిపారు. ఇకనుంచి అన్ని పార్టీ కార్యక్రమాలు ఇక్కడి నుంచే మొదలవుతాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి అధిక సంఖ్యలో పాల్గొన్న పెద్ద ఒక్క కార్యకర్తకు, నాయకులకు ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నియోజక ఇన్చార్జులు నేదరమల్లి రామ్ కుమార్‌రెడ్డి, కిలివేటి సంజీవ య్య, పర్వత రెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, ఆనం విజయకుమార్ రెడ్డి, పోలు బోయిన అనిల్ కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు ప్రాజెక్టు కమిటీ ఎన్నిక

**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** మండలంలోని పొన్నెబోయిన చెంచురామయ్య(గండిపాళెం) జలాయశయం కమిటీ ఎన్నిక శనివారం నిర్వహించనున్నట్లు జలవనరుల శాఖ డీఈ కె.చంద్రమౌళి శుక్రవారం తెలిపారు. జలాశయం పరిధిలోని 17 డిస్ట్రిబ్యూటరీల అధ్యకులు చైర్మన్, వైస్ చైర్మన్లను ఎన్నుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

## అమిత్ షా వ్యాఖ్యలపై నిరసన




**ఉదయగిరి, మేజర్‌న్యూస్ :** పార్లమెంట్లో కేంద్ర హెూమంత్రి అమిత్ షా రాజ్యాంగ నిర్మాత డాక్టర్బీఆర్ అంబేద్కర్ పట్ల చేసిన వ్యాఖ్యలపై ప్రజాసంఘాల ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక పంచాయతీ బస్టాండ్ సెంటర్లో నినాదాలతో కూడిన నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా నాయకులు కాకు వెం కటయ్య మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగాన్ని రూపకల్పన చేసి దేశానికి సేవలందించిన మహెూన్నత వ్యక్తన్నారు. ఆయనపై అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరమన్నారు. ఇదే తరహాలో అంబేద్కర్ పై విషం కక్కితే పేద, బడుగు, బలహీనవర్గాలు, ప్రజాసంఘాలు ఏకమై ఉద్యమించాల్సి వస్తుందన్నారు. ఇప్పటికైనా అమిత్ బేషరుతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు కోడె రమణయ్య, పడ్స్ రమణయ్య, ఎస్.బాలయ్య, శ్రీరాములు, ఆర్.తిరుపతి. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా సునంద



**నెల్లూరు, మేజర్‌న్యూస్ :** జిల్లా మహిళా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా కె సునంద రెడ్డి నియమితులయ్యారు. గతంలో ఆమె ప్రభుత్వ ఆసుపత్రి అభి వృద్ధి కమిటీ చైర్మన్‌గా, 36వ డివిజన్ కార్పొరేటర్‌గా పనిచేసే ఉంది. ముఖ్యం గా ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్‌గా తనదైన శైలిలో బాధ్యతలు వహించి అటు ప్రజల నుండి, ఉద్యో గస్తుల నుండి మంచి పేరు ప్రఖ్యాతులు తెచ్చుకుని ఉన్నారు. ఈ నేపథ్యంలో ఆమె మంచి పనులను దృష్టిలో ఉంచుకొని మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, ఆనం విజయ్ కుమార్ రెడ్డి, అనిల్ కుమార్ యాదవ్, చంద్రశేఖర్ రెడ్డి పార్టీకి విధేయురాలుగా పనిచేస్తుందని దృష్టిలో ఉంచుకొని జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలుగా నియమించారు. కష్ట కాలంలో పార్టీని నడిపించగలిగే శక్తి సామర్థ్యం ఉన్న వ్యక్తిగా ఆయన భావించి ఉన్నతమైన పదవిని ఇచ్చారని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు తెలుపుతున్నారు. ఆమె హయాంలో ప్రభుత్వ ఆసుపత్రి, మెడికల్ కాలేజ్ అభివృద్ధికి ఎనలేని కృషి చేసింది. అదేవిధంగా రాబోయే కాలంలో పార్టీని కూడా బలోపేతం చేస్తుందని వైసిపి నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు.

## దేవస్థానం భూములకు హద్దులు ఏర్పాటు




**కొడవలూరు, మేజర్‌న్యూస్ :** కొడవలూరు మండలం నార్త్ రాజుపాలెం గ్రామంలోని శ్రీ లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానంకు సంబంధించిన రెవెన్యూ రికార్డులలో సర్వే నంబర్ 10/3, సర్వే నంబర్ 350లలో 1 ఎకరా 17 సెంట్లు భూమిలో ఆక్రమణలో ఉన్న కారణంగా శ్రీ లక్ష్మీ ప్రసన్న వెంకటేశ్వర స్వామి దేవస్థానం ఆలయ ట్రస్ట్ ఇరువురు యోగానంద రెడ్డి మండల తహసిల్దార్ స్ఫూర్తిరెడ్డికు వాట్సాప్ సమాచారంతో విన్నవించుకోగా తహసిల్దార్ వెంటనే స్పందించి స్వామి వారి భూమికి సర్వే చేసి హద్దులు ఏర్పరిచారు. ఈ కార్యక్రమంలో విలేజ్ సర్వేయర్ మహేంద్ర సర్వేయర్ సుధామణి ఆలయ ఉద్యోగులు పొన్నూరు చంద్ర జాన ఈశ్వరయ్య సీనయ్య తదితరులు పాల్గొన్నారు.